

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 04 సెప్టెంబర్ 2025 పేజీలు : 04


# నేను క్రికెట్ క్రీడాకారుడినే

- క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



టాస్ వేసి టోర్నీ ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

తాను కూడా క్రికెట్ క్రీడాకారుడిని అని క్రికెట్ తో తనకు చాలా అనుబంధం ఉందని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు.స్థానిక ఆర్ డి టి స్టేడియంలో బుధవారం జరిగిన ఏ సి ఏ అండర్ 19 క్రికెట్ టోర్నీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆంధ్ర ప్రెసిడెంట్ వర్సెస్ బరోడా జట్లమధ్య నిర్వహించిన మ్యాచ్ కు టాస్ వేసి టోర్నీని ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రికెట్ టీంల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారురు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ తనకు క్రికెట్ అంటే చాలా ఇష్టమని తాను కూడా విజయవాడ వేదికగా జరిగిన ఐఏఎస్ క్రికెట్ లీగ్ పోటీలలో తమ జట్టు విజేతగా నిలిచిందన్నారు.అనంత వేదికగా జరుగుతున్న క్రికెట్ టోర్నీలో రాణించి భవిష్యత్తు భారతదేశ క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఏసీఏ అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం తనకుఎంతో సంతోషంగా ఉందన్నారు.అన్ని క్రీడలకు వేదికగా అనంతపూర్ ఆర్ డి టి నిలవడం గర్వకారణమన్నారు. అనంతపురం వేదికగా దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నీని విజయవంతంగా గత ఏడాదినిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. అండర్ 19 క్రీడా పోటీలు భవిష్యత్తును మలుపు తిప్పే క్రీడా పోటీలని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఇలాంటి టోర్నీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దృఢత్వం పెరుగుతుందని తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు.క్రీడల నుంచే గెలుపు ఓటముల గురించి యువతకు తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి భీమ లింగారెడ్డి, ఏ సి ఏ జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ అచ్యుతారావు, సెలెక్టర్ లీలా మోహన్ రెడ్డి, ట్రెజరర్ షబ్బీర్ అహ్మద్, మాజీ రంజీ ప్లేయర్ సురేష్, మాజీ కార్యదర్శులు రామలింగారెడ్డి, డిఆర్ ప్రసన్న ఎడిసిఏ నెంబర్ టీవీ చంద్రమోహన్ రెడ్డి, విజయ్ కుమార్, మొహమ్మద్ రఫీ, సర్దార్ డిసిసిఐ లెవెల్ టు కోచ్ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ క్రీడాకారులు కమలాకర్ నాయుడు ,కోచ్ లు ఆర్ కుమార్ నరేష్ ఆర్ ప్రవీణ్ , ఇనాయకుల్లా మ్యాచ్ అఫీషియల్స్ అన్సర్, ఖాన్ ,సాయిరాం, సుదర్శన్, అక్కులన్న తదితరులు పాల్గొన్నారు.తొలి రోజు బరోడా, ఏసిఏ సెక్రటరీ జట్ల విజయంవిశ్వాస్ పటేల్ సెంచరీఅనంత క్రీడామైదానంలో తొలిరోజు జరిగిన మ్యాచ్ లలో బరోడా, ఏసిఏ సెక్రటరీ జట్లు విజయం సాధించారు.ప్రధాన మైదానంలో బరోడా ఏసిఏ ప్రెసిడెంట్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో బరోడా జట్టు విజయం సాధించింది.టాస్ గెలిచిన ఏసిఏ ప్రెసిడెంట్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 46.5 ఓవర్లలో 235 ఆలౌట్ అయ్యింది.జట్టులో వీర రెడ్డి 68 బంతుల్లో 97 పరుగులు,గురు విఘ్నేష్ 37 బంతుల్లో 36 పరుగులు ,షాహుల్ హమీద్ 27 పరుగులు సాధించగా బౌలర్లు రోనక్ ఖండీవర్ 4, తివారీ విధాన్ 2,కేశవ్ వార్కే 2 వికెట్లు తీశారు.బరోడా జట్టులో విశ్వాస్ పటేల్ 105 పరుగులు చేసి టోర్నమెంట్‌లో మొదటి సెంచరీని సాదించారు.అదే విధంగా స్మిత్ రథ్వా 44 పరుగులు,ధృవల్ రబారీ 33 పరుగులు సాధించగా 38.1 ఓవర్లలో 241/4 లతో విజయం సాధించింది.రెండవ గ్రౌండ్ లో జరిగిన మ్యాచ్ లో ఏసిఏ సెక్రటరీ జట్టు మధ్యప్రదేశ్ జట్టుపై విజయం సాధించింది. మధ్యప్రదేశ్ జట్టు టాస్ గెలిచి మొదట ఫీల్డ్ గా ఎంచుకోగా ఏసిఏ సెక్రటరీ జట్టు 40.4 ఓవర్లలో 229/10 పరుగులు సాధించింది.అనంతరం బ్యాటింగ్ చేసిన మధ్యప్రదేశ్ జట్టు 217 48.1 ఓవర్లు ఆడి 217 పరుగులకు ఆలౌట్ కావడంతో ఏసిఏ సెక్రటరీ జట్టు12 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఏసిఏ సెక్రటరీ. జట్టులో ఈశ్వర్ రిత్విక్ 54 బంతుల్లో 78 పరుగులు,సిద్ధు కార్తీక్ రెడ్డి 66 బంతుల్లో 67 పరుగులు,హృతిక్ వర్మ 48 బంతుల్లో 31 పరుగులు సాదించారు.మధ్యప్రదేశ్ జట్టులో అర్నవ్ శారద 101 బంతుల్లో 74 పరుగులు,ప్రతీక్ శుక్లా 57 బంతుల్లో 33 పరుగులు సాదించారు. గురువారం బరోడా, మధ్యప్రదేశ్ జట్ల మధ్య,ఏసిఏ సెక్రటరీ ఏసిఏ ప్రెసిడెంట్ జట్ల మధ్య మ్యాచ్ లు జరుగుతాయని ఏడిసిఏ కార్యదర్శి భీమ లింగారెడ్డి పేర్కొన్నారు.





సెంచరీ చేసిన విశ్వ పటేల్,4 వికెట్లు తీసిన రోనాక్ కండివార్

# గెలుపు ఒక చరిత్ర ఐతే హామీలు అమలు మరో చరిత్ర

- అందుకే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ - ప్రభుత్వ విప్ కాల్వ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





విజయోత్సవ సభకు భూమిపూజ చేసి, పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం సెప్టెంబర్ 03 ప్రభాతవార్త**

రాష్ట్రంలో 164 స్థానాలతో అధికారంలో రావడం ఒక చరిత్ర అయితే 15 నెలల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఇంకో చరిత్ర అని.. ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గపాటి, పరిటాల శ్రీరామ్ అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభను అనంతపురంలో జరగనుండగా ఇందుకు సంబంధించిన సభాస్థలికి ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి నాని, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బీజేపీ నేతలు రాజేష్, సందిరెడ్డి శ్రీనివాసులు, కాపు రామచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు, కూటమి పార్టీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 15 నెలల్లో 5 కీలక హామీలు నెరవేర్చమన్నారు. ఇంకో హామీ నెరవేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలో నెరవేర్చిన హామీలను ఏడాది గడవకముందే నెరవేర్చడం అన్నది అత్యంత సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. జగన్ విధ్వంసకర పాలనలో పది లక్షల కోట్లు అప్పులు మిగిల్చిపోతే.. దానిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఊహించని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. మరో 15 సంవత్సరాలు ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని ప్రజలు కూడా భావిస్తున్నారన్నారు. 15 నెలల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అందుకే ప్రజలంతా సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అంటున్నారన్నారు. ఈనెల 10న బహిరంగ సభ నిర్వహించబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు 164 మంది ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మొత్తం 3.50లక్షల మంది ఈ సభకు హాజరయ్యేలా ప్రణాళికలు చేస్తున్నట్టు చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ పాలన సాగుతోందన్నారు. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చి.. ఆ సంతోషాన్ని పంచుకునేందుకు సక్సెస్ మీట్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గతంలో మూడు పార్టీ కలిసి మంచి విజయాన్ని సాధించామని.. ఇప్పుడు హామీల అమలుపై మేమంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ పండుగలో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు పార్టీల నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. మరోవైపు టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పినట్టుగా మా పార్టీలు కలిసి సుపరిపాలన అందిస్తామని.. ఇప్పుడు చెప్పిన ప్రకారమే అది చేసి చూపిస్తున్నామన్నారు. మరో 15ఏళ్ల పాటు ఈ ఐక్యత ఉంటుందని.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జె ఎల్ మురళీధర్, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, మాజీ ఎంపీ సైఫుల్లా, టిడిపి రాష్ట్ర నాయకులు ఆలం నరసానాయుడు, సింగవరం రవి, జిరయతి గౌస్ మోద్దిన్, టిడిపి జిల్లా నాయకులు సరిపూటి రమణ, కోణంకి గంగారం, సుధాకర్ యాదవ్, ఫిరోజ్ అహ్మద్, రాజారావు, సరళ, కుంచెపు వెంకటేష్, దలవాయి వెంకట నారాయణ, సంగా తేజస్విని టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దారెడ్డి..దయచేసి సహకరించండి..!

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ఎస్పీ లేఖ - సెప్టెంబరు 5 తర్వాత ఏర్పాట్లు చేసుకోమన్న ఎస్పీ



తిమ్మంపల్లిలో అనుచరులతో సమాలోచనలు చేస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

రాజకీయంగా అత్యంత సమస్యాత్మక ప్రాంతమైన తాడిపత్రిలో శాంతి భద్రతల అవసరాల దృష్ట్యా మీ పర్యటన ప్రణాళికను పున:పరిశీలించుకొని సహకరించాలని ఎస్పీ జగదీష్ తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి మంగళవారం లేఖ రాయడంతో ఆయన పర్యటన మరోసారి వాయిదా పడింది. అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు మీ పర్యటనకు పోలీసు రక్షణ కల్పించడానికి అవసరమయ్యే ఖర్చు వివరాలు మేము తెలియజేయాలంటే కనీసం రెండు రోజులు ముందు మీరు మాకు మీ పర్యటన వివరాలు ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి 2వ తేదీ ఎస్పీకి సమాచారం ఇచ్చి 3వ తేదీనే తాడిపత్రి పర్యటనకు వెళతామని పేర్కొనడంతో ఎస్పీ పై విధంగా స్పందించారు. పెద్దారెడ్డి ప్రతిపాదించిన 3వ తేదీనే ఆయనకు రక్షణ కల్పించాలంటే తగిన పోలీసు బలగాలు అందుబాటులో లేవని, ఇప్పటికే హిందూపురం, కదిరిలలో జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాలకు పోలీసు బందోబస్తును కేటాయించామని ఎస్పీ వివరించారు. ఇక 5వ తేదీన మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా విస్తృత రక్షణ ఏర్పాట్లు చేపట్టాల్సి ఉందని, ఒక రోజు ముందు మీ పర్యటన సమాచారం మా దృష్టికి తెచ్చి బందోబస్తు కల్పించాలంటే రాజకీయంగా అత్యంత సమస్యాత్మక ప్రాంతమైన తాడిపత్రిలో ఆ అవకాశం లేదని తన లేఖలో ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలకు కట్టుబడి ప్రశాంతతకు సహకరించాలని, సెప్టెంబరు 5వ తేదీ తర్వాత తాడిపత్రి పర్యటన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. 5వ తేదీ తర్వాత మీ పర్యటనకు తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని పెద్దారెడ్డికి ఎస్పీ హామీనిచ్చారు.

**పోలీసులకు సహకరిస్తాం**

**కేతిరెడ్డి పెద్దారెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే**

సుప్రీంకోర్టు ఆదేశాలతో తాడిపత్రి పర్యటనకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయి. శాంతి భద్రతలను, బందోబస్తు ఏర్పాట్లలో తమకున్న ప్రస్తుత సమస్యలను పోలీసులు మా దృష్టికి తీసుకొని వచ్చి ప్రశాంతతకు సహకరించమని కోరారు. రెండు రోజులు ముందుగా నా పర్యటన సమాచారం వారికి ఇవ్వాలని కోరారు. పోలీసులకు సహకరిస్తూ 5వ తేదీ తర్వాతనే నేను తాడిపత్రికి వెళ్లేలా నా పర్యటనలో మార్పు చేసుకున్నాను.

# రాజధాని ఢిల్లీలో 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

-హాజరైన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశం దృశ్యం



కౌన్సిల్‌కు హాజరైన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

దేశ రాజధాని కొత్త ఢిల్లీలో బుధవారం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో రెండు రోజులు జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్‌లో తొలిరోజు కేంద్రం ప్రతిపాదించిన జీఎస్టీ సంస్కరణలపై చర్చించి దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే పలు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రంలో ఈ ఏడాది జీఎస్టీ వసూళ్లపై పలు విషయాలను కౌన్సిల్ దృష్టికి తెచ్చారు.

# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

- కేశాపురం సింగల్ విండో ప్రెసిడెంట్ మరియు కార్యవర్గ సభ్యులు చేత ప్రమాణం శ్రీకారం చేయించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



సభను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



నూతన సింగల్ విండో ప్రెసిడెంట్ గా ఎంపికైన గుత్తి బాబయ్య ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ,జనసేన నాయకులు

**కొత్తచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

రైతులు సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి చేస్తుందని పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు కొత్తచెరువు మండల పరిధిలో కేసాపురం ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం బుధవారం నిర్వహించారు ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు ఎమ్మెల్యేకి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు అంతరం కేసాపురం ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా జనసేన పార్టీకి చెందిన కోడపగానిపల్లి గుత్తి బాబయ్య , మరియు పాలకవర్గ సభ్యులు కేశప్ప రామకృష్ణ లు ను సొసైటీ బ్యాంకు సీఈవో ప్రతాపరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యుల ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ


మిగతా 3లో...

# నోటిఫికేషన్లు సరే.. భర్తీ ఎప్పుడు..?

- జూలై 24న విడుదలైన నోటిఫికేషన్ లో ఆరు పోస్టులు - అందులో ఒక పోస్ట్ కు ఈనెల 2న నోటిఫికేషన్ విడుదల
- స్పష్టత లేక గందరగోళంలో అభ్యర్థులు - ఇది సమగ్రశిక్ష సెక్టోరియల్ పోస్టుల భర్తీ పరిస్థితి - తెలిసినా పట్టించుకోని జిల్లా యంత్రాంగం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు భర్తీకి అధికారులు నోటిఫికేషన్లు ఇస్తున్నారు. కానీ పోస్టులు మాత్రం భర్తీ చేయడం లేదు. జూలై 24న విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఆరో పోస్టులు ఉంటే.... అందులో ఒక పోస్టుకు ఈనెల 2న నోటిఫికేషన్ విడుదల చేయడం తో అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. అనంతపురం జిల్లా సమగ్ర శిక్షలో ఏఎంఓ, అసిస్టెంట్ ఏఎంఓ (కన్నడ), అసిస్టెంట్ అలెస్కో, అసిస్టెంట్ ఐఈడీ, అసిస్టెంట్ సిఎంఓ, ఏఎస్ఓ పోస్టులు భర్తీకి అధికారులు జూలై 24న నోటిఫికేషన్ ను విడుదల చేశారు. అదే రోజు నుండి 30వ తేదీ లోపు దరఖాస్తులకు గడువు ఇవ్వడంతో 172 దరఖాస్తులు వచ్చాయి. ఆ దరఖాస్తులను కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రత్యేక టీముల ద్వారా పరిశీలన చేయించడం జరిగింది. అందులో 47 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన అభ్యర్థులకు ఆగస్టు 11, 12 వ తేదీల్లో రెండు రోజులపాటు అసిస్టెంట్ కలెక్టర్ ఆధ్వర్యంలో డీఈఓ, డైట్ కళాశాల ప్రిన్సిపల్, ఏపీసీ కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అయితే అప్పటినుండి ఆ ప్రక్రియ ముందుకు సాగకుండా ఆగిపోయింది.



జూలై 24న ఆరు పోస్టులకు విడుదల అయిన నోటిఫికేషన్



ఈనెల 2న ఒక పోస్టుకు విడుదల అయిన నోటిఫికేషన్

**తాజాగా మరో ఒక నోటిఫికేషన్ :**

సమగ్రశిక్షలోని ఒక సెక్టోరియల్, ఐదు అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు భర్తీకి జూలై 24న నోటిఫికేషన్ విడుదల అయింది. అయితే అందులో ఒక పోస్ట్ (అసిస్టెంట్ ఐఈడీ)కు సమగ్రశిక్ష ఏపీసీ మంగళవారము నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే జూలై 24న విడుదల చేసిన నోటిఫికేషన్ లోని పోస్టులు భర్తీ ఏమైందో కూడా అర్థం కావడం లేదు. ఆ నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తిగా ముగిసిన తర్వాత ఒకవేళ అర్హులైన అభ్యర్థులు లేక పోస్టులు మిగిలితే ఇప్పుడు ఖాళీ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. కానీ ఆ ప్రక్రియ ఏమైందో కూడా అభ్యర్థులకు స్పష్టత లేకపోవడంతో గందరగోళానికి గురవుతున్నారు. అసిస్టెంట్ ఐఈడీ పోస్టుకు మాత్రమే ఎందుకు నోటిఫికేషన్ ను విడుదల చేశారో కూడా అర్థం కాక అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. ఈ పోస్టుకు రెండవ తేదీ నుండి ఆరో తేదీ వరకు దరఖాస్తులు, 8న దరఖాస్తుల పరిశీలన, 10న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పొందుపరచడం జరిగింది. ఇలా నోటిఫికేషన్లు ఇస్తున్నారే కానీ.. పోస్టులు భర్తీ ఎప్పుడు చేస్తారని జిల్లా యంత్రాంగాన్ని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఆరు సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇతర అసిస్టెంట్ సెక్టోరియల్స్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో వారు పని ఒత్తడికి గురవుతున్నారు. కనీసం ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు కోరుతున్నారు. అయితే దీనిపైన జిల్లా యంత్రాంగం స్పందిస్తుందా..? లేదా..? అన్నది వేచి చూడాల్సిందే.

**కలెక్టర్ ఆదేశాల మేరకు రీ నోటిఫికేషన్ ఇచ్చాము :**

సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ సమగ్రశిక్షలో ఖాళీగా ఉన్న ఆరు సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు భర్తీకి జూలై 24న నోటిఫికేషన్ విడుదల చేశాము. ఇందుకు 172 దరఖాస్తులు వచ్చాయి. అందులో 47 మందిని ఇంటర్వ్యూలకు ఎంపిక చేసాము. ఇంటర్వ్యూలకి ఎంపికైన వారికి రెండు రోజులు పాటు అసిస్టెంట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అందులో అసిస్టెంట్ ఐఈడీ పోస్ట్ కు అర్హులైన అభ్యర్థి లేకపోవడంతో, ఉన్న ఒక అభ్యర్థి నాట్ విల్లింగ్ ఇవ్వడంతో ఆ పోస్టుకు రీనోటిఫికేషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతోనే ఈనెల రెండో తేదీ నోటిఫికేషన్ విడుదల చేశాము. అంతేతప్ప ఇందులో మా సొంత నిర్ణయాలు లేవు. ఈ విషయంలో ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే మీరే నేరుగా కలెక్టర్ సార్ ని అడగండి.

# వాల్మీకి బోయల ఎస్టీ సాధనకై గల్లీ నుంచి డిల్లీ వరకు పోరాటం చేస్తాం

- వాల్మీకి బోయ (APVBS) సంఘం నాయకులు
- అనంతపురంలోని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఇల్లు ముట్టడి
- నాయకులను అరెస్టు చేసి నాల్గవ పోలీసు స్టేషన్‌కు తరలించిన పోలీసులు



ధర్నా చేస్తున్న నాయకులు





నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించిన దృశ్యం

**అనంతపురం, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త బ్యూరో)**

ఎపిలో వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చాలనీ డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ (APVBS) సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు అనంతపురం జిల్లా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఇల్లు ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి నాయుడు మరియు ఉపాధ్యక్షుడు కేశవ, అనంతపురం జిల్లా అధ్యక్షుడు మాధవయ్య, యూత్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి నరేష్,స్టేట్ యూత్ వింగ్ క్రాంతి కుమార్, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు రమేష్,మేకల శివ,నాగేంద్ర, బాలకృష్ణ మరియు కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్‌లను అక్రమంగా అరెస్టు చేసి నాల్గవ పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీయొక్క వాల్మీకి ఉధ్యమ కారులందరూ కలిసి జాతి కోసం ఇలాంటి అక్రమ అరెస్టులకు భయ పడేది లేదని ఏది ఏమైనా సరే ఎస్టీ సాధనకై నిరంతరం గల్లీ నుంచి డిల్లీ వరకు పోరాటం చేసి ఎస్టీ హక్కును సాధించుకుంటామని యావత్తు వాల్మీకి సహోదరులందరికి తెలియజేస్తూ ఈ ఉధ్యమాన్నీ ఇంతటితో ఆపకుండా మరింతగా ఉధృతంగా చేస్తామని జై వాల్మీకి అనే నినాదంతో నాయకులకు హెచ్చరించడం జరిగింది. ఈరోజు ఇళ్ళు ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీయొక్క వాల్మీకి సహోదరులందరికి ఎపివిబియస్ రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి నాయుడు ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన సిమెంట్ రోడ్డు ప్రారంభం



నూతన సిమెంట్ రోడ్డు పరిశీలిస్తున్న దృశ్యం

హిందూపురం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలోని పరిగి బస్టాండ్ నందు మున్సిపల్ జనరల్ నిధులు రూ. 26.5 లక్షలతో నిర్మించిన నూతన సిమెంట్ రోడ్డు బుధవారం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఏడాది కిందట స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ ఈ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. పనులు ఆలస్యంగా ప్రధమమైనప్పటికీ ఎట్టకేలకు పూర్తి కావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు, మున్సిపల్ చైర్మన్ రమేష్, కమిషనర్ మల్లికార్జున,ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్, నాయకులు చంద్రమోహన్ యాదవ్, పవన్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

## హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంలో అర్చకుల పాత్ర కీలకమైనది

రాయదుర్గం సెప్టెంబర్ 03ప్రభాతవార్త

హిందూ సంస్కృతి సాంప్రదాయలు కాపాడుట లో అర్చకుల పాత్ర చాలా ముఖ్యమైనదని దక్షిణాది ఆర్చక పురోహిత ప్రముఖ్ శివశంకర్ పేర్కొన్నారు బుధవారం రాయదుర్గం పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయం నందు విశ్వహిందూ పరిషత్ రాయదుర్గం అధ్యక్షులు శ్రీ మద్దిలేటి సత్యనారాయణ అధ్యక్షతన ప్రఖండ స్థాయి విశ్వ హిందూ పరిషత్ అర్చక పురోహిత విభాగపు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రాయదుర్గం పట్టణం, 20 గ్రామాల నుండి 45 మంది అర్చకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దక్షిణాంధ్ర ప్రాంత అర్చక పురోహిత ప్రముఖ శ్రీ శివశంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు శివశంకర్ మాట్లాడుతూ హిందూ సమాజంలో సంస్కృతి సాంప్రదాయాలను దేవాలయాల ప్రతిష్టను పెంచడంలో అర్చకుల పాత్ర చాలా పెద్దదని హిందువులను చైతన్య పరిచే కార్యక్రమం నిరంతరం చేస్తున్నారని ఇది ఇకముందు కూడా కొనసాగాలని తెలియజేశారు. ఈ దేశంలో అర్చకులు పురోహితుల వల్ల మతమార్పిడులు చాలావరకు ఆగాయని ధర్మజాగరణ లో వారు ఎప్పుడూ ముందున్నారని గుర్తు చేశారు. దేశంలో ఏర్పడిన ప్రస్తుత పరిస్థితుల పట్ల అర్చకులు పురోహితులు మరింత జాగరుకులై హిందూ ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమం ధర్మరక్షణ కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవరెడ్లపల్లి రాజేష్,సంఘటన కార్యదర్శి మిట్టే రామన్న సహకార దర్శి ఘటకారి సాయి ప్రసాద్ సత్సంగ ప్రముఖ వన్నల్లి మహేష్ సహసంగ ప్రముఖ దొడగట్టే తిప్పే స్వామి ప్రచార ప్రముఖ పెనుగొండ వినోద్ పాల్గొన్నారు

## మాడ్రన్ కాలేజ్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

కనేకల్లు సెప్టెంబర్ 03 ప్రభాతవార్త




విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ.

కనేకల్ మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ మరియు కాలేజ్ నందు విద్యార్థులకు బుధవారం ఎంఈఓ లక్ష్మన్న ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మన్న మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మోడల్ స్కూల్ నందు ఇటీవల పొగాకు నివారణ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు ప్రజలకు యువతకు వివరించారు విద్యార్థుల సామాజిక సేవను గుర్తించి జిల్లా కలెక్టర్ విద్యార్థులకు బ్యాగులు పంపగా బ్యాంకులను బుధవారం పంపిణీ చేశామని ఎంఈఓ తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి దత్త రాజేష్ షేక్ జమీర్ ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని సందర్శించిన ప్రాజెక్ట్ డైరెక్టర్



అంగన్వాడి వర్కర్‌తో మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరెక్టర్

కనేకల్లు సెప్టెంబర్ 03 ప్రభాతవార్త

కనేకలు మండల కేంద్రంలో గల ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన సెక్టార్ మీటింగ్‌కు ప్రాజెక్ట్ డైరెక్టర్ హాజరు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ సప్లమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం గురించి, టేక్ హోమ్ రేషన్ పంపిణీ, గర్భవతులకు బాలింతలకు,పిల్లలకు అందిస్తున్న సేవల గురించి సమగ్రంగా వివరించారు. అలాగే రికార్డుల నిర్వహణ పద్ధతి, పారదర్శకత లబ్ధిదారులకు సరైన సేవలు అందుతున్నాయా అనే అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అంగన్వాడి వర్కర్స్ కు సూపర్వైజర్లకు తగు సూచనలు తెలియజేశారు. తమ తమ అంగనవాడి సెంటర్ల పరిధిలో యుక్త వయసులో పెళ్లిళ్లు అవుతున్న మరియు గర్భిణీలు మగ ఆడ నిద్దర నుంచి పరీక్షలు చేసుకుంటున్నారని తెలిసినా ఆయాలు సిడిఎస్ కార్యాలయానికి తెలియజేయాలనీ అంగనవాడి వర్కర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి అంగన్వాడి వర్కర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వృద్ధురాలు

కళ్యాణదుర్గం మండలం కామక్కపల్లి అటవీ ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందింది. సేకరించిన సమాచారం మేరకు మృతురాలు పేరూరు గ్రామానికి చెందిన తిప్పక్క (67)గా గ్రామస్తులు తెలిపారు. కామక్కపల్లి నుండి చెల్లెలు ఉన్న మర్రిమాకులపల్లి గ్రామానికి నడుచుకుంటూ వెళుతూ అనుమానాధస్పస్థితిలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ముక్కు నుండి రక్తం కారుతూ ఉండటంతో ప్రమాదవశాత్తు కింద పడి మరణించిందా..? లేదా రోడ్డు ప్రమాదానికి గురైందా..? ఎవరైనా యాక్సిడెంట్ చేసి హిట్ అండ్ రన్ గా వెళ్లిపోయారా..? ఎవరైనా హత్య చేశారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## సూపర్‌వైజర్లకు పోలింగ్ బూత్ స్థాయి అధికారులకు అవగాహన సదస్సు



మాట్లాడుతున్న తహశీల్దారు బి.అనిల్‌కుమార్

బెలుగుప్ప, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో బుధవారం సూపర్‌వైజర్లకు, పోలింగ్‌బూత్‌స్థాయి అధికారులకు తహశీల్దారు బి.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా కలెక్టర్, ఓటరు నమోదు అధికారి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం 149 ఓటరు నమోదు చేసే కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఫారం-6,7,8 అప్లికేషన్లను త్వరలో ఓటరును మండలంలో ఉండే ఓటర్లు నమోదు చేసే కార్యక్రమంను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు గురు బ్రహ్మ, మండల రెవెన్యూ అధికారి నగేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే కళాశాలను పరిశీలించిన ఎంఈఓ ప్రసాద్ రెడ్డి



పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంఈఓ

గుడిబండ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలను మండల విద్యాధికారి ప్రసాద్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందిస్తున్న భోజనం,సౌకర్యాలపై ప్రిన్సిపాల్ ప్రసాద్ ను ఆరా తీశారు.అలాగే కళాశాలలో జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. తదనంతరం విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధ్యాపకులకు సూచించారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక

కొత్తచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త.



మాణిక్యం ఇషాక్ తెలుగు ఉపాధ్యాయులు, పి.జయచంద్ర హిందీ ఉపాధ్యాయులు

శ్రీ సత్య సాయి జిల్లా నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు కొత్తచెరువు మండలం బండ్లపల్లి జడ్పీహెచ్ఎస్ లో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మాణిక్యం ఇషాక్ , రొద్దం మండలం కోకిర జడ్.పి.హెచ్.ఎస్ లో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పి.జయచంద్రలు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు ఈనెల ఐదో విజయవాడలో జరుగుతున్న ఉపాధ్యాయ దినోత్సవం (సర్వేపల్లి రాధాకృష్ణజయంతి) పురస్కరించుకొని ఉత్తమ అవార్డు గ్రహీతలకు అవార్డులు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## జిల్లాలో పంటల సాగు పై రైతులకు వ్యవసాయశాఖ సూచనలు

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:

శ్రీసత్యసాయి జిల్లాలో మొత్తం 2,19,950 హెక్టార్ల సాధారణ విస్తీర్ణంలో ఇప్పటివరకు 86,638 హెక్టార్లలో వివిధరకాల పంటలుసాగు చేయబడ్డాయని జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో జిల్లాలో సాధారణంగా 204 మి.మీ వర్షపాతం ఉండగా, ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 386 మి.మీ వర్షపాతం నమోదైందని,జిల్లాలో ప్రధానంగా వేరుశనగ, కంది, మొక్కజొన్న, ప్రత్తి, ఆముదం, వరి పంటలు సాగులో ఉన్నాయని. వీటికి అవసరమైన ఎరువులు యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, పోటాష్‌కలిపి 22,154 టన్నులు అవసరం ఉండగా ఇప్పటివరకు రైతులు 13,600 మెట్రిక్ టన్నుల యూరియా, 4,995 మెట్రిక్ టన్నుల డీఏపీ వినియోగించారన్నారు. అయితే ఇంకా 1,492 మెట్రిక్ టన్నుల యూరియా, 880 మెట్రిక్ టన్నుల డీఏపీ అవసరం ఉన్నదని ఆయన తెలిపారు. హంద్రీ-నీవా కాలువ క్రింద వరిపంట సాగు చేయకుండా ఆరుతడి పంటలు సాగుచేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.అధిక యూరియా వాడకం వలన పంటల తెగుళ్లు, పురుగులు పెరుగుతాయి కాబట్టి వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు మేరకు మాత్రమే ఎరువులు వాడాలని సూచించారు. ఎరువుల లభ్యతపై ఫిర్యాదుల కోసం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఎరువుల లభ్యతపై ఏవైనా సమస్యలు ఉంటే 91777 68274 నంబర్‌కి రైతులు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా వ్యవసాయాధికారి రాము నాయక్ తెలిపారు.

## నూర్‌భాషాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి -రాష్ట్ర అధ్యక్షుడు బాజీ



రాష్ట్ర అధ్యక్షుడు బాజీ ప్రసంగిస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన నూర్‌భాషా కులస్తులకు అన్ని రాజకీయపార్టీలు ప్రాధాన్యతనిచ్చి తగు గుర్తింపు ఇవ్వాలని నూర్‌భాషా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎస్ బాజీ డిమాండ్ చేశారు. స్థానిక కెఎం ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 30 లక్షల మందికి పైగా ఓటర్లు వున్న తమ కులస్తులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కనీసం రెండు ఎమ్మెల్యే, ఒక ఎంపి, ఎమ్మెల్సీ, స్థానాలను తమ కులస్తులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా నియామకమైన రాష్ట్రకన్వీనర్ సాదిక్‌బాషా, జిల్లాఉపాధ్యక్షుడు కుళ్లాయి బాబు, జిల్లా కార్యదర్శి బాచుపల్లి బాబులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌వన్నూర్‌బీ, మాజీసర్పంచు హుస్సేన్ పీరా, జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు వరిగడ్డి షెక్షావలి, మహబూబ్‌బాషా, సంఘం రాయలసీమ కోఆర్డినేటర్ మోదీన్‌బాష, న్యాయవాది నూర్‌మహమ్మద్, మహబూబ్‌బాషా, షఫీ, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మద్దెల చెరువు సూరి జయంతి వేడుకలు

కనగానపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త




కేక్ కట్ చేస్తున్న వైసీపీ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, గంగుల భానుమతి.

మండలంలోని మద్దెలచెరువు గ్రామంలో గంగుల సూర్యనారాయణ రెడ్డి అలియాస్ మద్దెల చెరువు సూరి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మద్దెల చెరువు సూరి భార్య వైసీపీ నాయకురాలు గంగుల భానుమతి, వైసీపీ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి వైయస్సార్, సూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. రక్తదాన శిబిరంలో వందలాది మంది సూరి అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గంగుల సుధీర్‌రెడ్డి వైసీపీ నాయకులు, సూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం గ్రామంలో పోలేరమ్మ జాతర

### జన సందోహంతో నారాయణపురం

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:



పోలేరమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మండలం నారాయణపురం గ్రామములో వెలసిన శ్రీ పోలేరమ్మ గ్రామ దేవత జాతర బుధవారం జన సందోహం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. 35 సంవత్సరాల అనంతరం గ్రామంలో పోలేరమ్మ జాతర నిర్వహిస్తూ ఉండటంతో నారాయణపురం గ్రామంలో ఇంటింటా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు విశేషంగా తరలి రావడంతో నారాయణపురం గ్రామ వీధులన్నీ జనంతో కిటకిటలాడాయి. భారీగా తరలివచ్చిన వాహనాలను గ్రామంలోకి వెళ్ళనీయకుండా పొలిమేరలోని ఆపివేసి పోలీసులు గట్టి బందోబస్తు చర్యలను తీసుకున్నారు. ఈ జాతరలో స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు, యువ నేత ధర్మతేజ, పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తరలి వచ్చారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత ఉమామహేశ్వర నాయుడు దొడగట్ట నారాయణ తలారి సత్తితో పాటు ఆ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు. రాజకీయ నాయకులే కాకుండా ప్రతి ఇంటి నుండి ఆహ్వానం అందుకున్న బంధుమిత్రులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి పాల్గొనడం విశేషం.

## రాయలసీమ సేవారత్న అవార్డు అందుకున్న కేఎల్ స్వామిదాస్

గుంతకల్లు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



కేఎల్ స్వామిదాస్‌ను అవార్డుతో సత్కరిస్తున్న దృశ్యం

మండలంలోని కసాపురం గ్రామానికి చెందిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ రాయలసీమ సేవారత్న అవార్డు అందుకున్నారు. బుధవారం పట్టణంలోని ఎస్‌కెపి డిగ్రీ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే ఎస్‌పి రాహుల్ మీనా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కల్లూరు ఉమన్ ఫారూఖ్‌ఖాన్ రచించిన భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తక పరిచయ వేదిక కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను గుర్తించి సేవా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో దళితుల సమస్యలు, వారి అభివృద్ధికై స్వామిదాస్ కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిప్పుసుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ తెలుగుసాహిత్యఅకాడమీ జాతీయఅధ్యక్షులు ఉమర్‌ఫరూక్ ఖాన్, శ్రీసాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జి.ప్రభాకర్, కేబి హాస్పిటల్ అధినేత డాక్టర్‌మంజూరు, ఎంపిడిఓనాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

లేపాక్షి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



చెక్కులను అందచేస్తున్న ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర

మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన శ్రీరాములు, శ్రీనివాసులుకు మంజూరైన 1,14,894 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ ప్రమాద బాధితులైన శ్రీరాములు, శ్రీనివాసులు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకోవడం జరిగిందన్నారు. ఆ చికిత్సలకు వెచ్చించిన మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కుల రూపంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మండల సమన్వయకర్త జయప్ప, కొండూరు సర్పంచు సిద్ధార్థ్, మాజీ ఎంపిపి ఆనంద్, నాయకులు అశ్వర్థప్ప, నాగరాజు, సిద్దలింగప్ప, శివప్ప, తిరుమలేష్, తిమ్మగానపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను ఆన్లైన్ పని నుండి మినహాయించండి

పుట్టపర్తి (కల్చరల్), సెప్టెంబర్ 03, ప్రభాతవార్త

ఉపాధ్యాయులను పాఠశాలల్లో అటెండెన్స్ మరియు బోధనకు మాత్రమే పరిమితం చేసి ఆన్లైన్ పని నుండి మినహాయింపు ఇవ్వాలని వైఎస్ఆర్‌టిఏ సత్యసాయి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పీవి రమణారెడ్డి మరియు లీలా ఇంద్ర ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఎటువంటి ఆన్లైన్ వర్క్ ఉన్నా ఎంఆర్‌సి, సిఆర్‌ఎం.టి, సచివాలయం ఉద్యోగులతో చేయించాలన్నారు. 1నుండి5 తరగతులు బోధించే ఒకరు ఇద్దరు ఉపాధ్యాయులు ఒక్కొక్కరు 10 నుంచి 12 సబ్జెక్ట్స్ చెబుతూ ఆన్లైన్ వర్క్ ఎలా చేయగలరని వారు ప్రశ్నించారు. ఆన్లైన్ వర్క్, ఇతర బోధనేతర పనులు కాకుండా సామర్థ్యాధారిత బోధన చేయడానికి మా ఉపాధ్యాయులు సర్వదా సిద్ధంగా ఉంటారన్నారు. ఇక సింగిల్ టీచర్ ఉపాధ్యాయుల సమస్యలు వర్ణనాతీతం కాబట్టి ఇకనుంచైనా బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలు మనుగడ సాధించాలన్నా ఉపాధ్యాయుల పోస్టులు నిలబడాలన్నా ప్రభుత్వ ఉపాధ్యాయులను బోధనేతర పనులనుంచి వెంటనే తప్పించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని వారు డిమాండ్ చేశారు. అలకాని పక్షంలో సామర్థ్యాల సాధనకు మమ్ములను బాధ్యులను చేయకండి అని కోరుచున్నామన్నారు.

## రూ. 16.83లక్షల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

రాయదుర్గం సెప్టెంబర్ 03 ప్రభతవార్త

ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులలో అత్యవసర శస్త్ర చికిత్సలు చేయించుకొన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బుధవారం సంబంధిత కుటుంబాలకు రాయదుర్గంలోని తన స్వగృహంలో స్థానిక శాసనసభ్యులు కాలవశ్రీనివాసులు అందించారు రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా చికిత్సలు చేయించుకున్న 30 మందికి రూ. 16.83లక్షలు చెక్కుల రూపంలో అందచేశారు. ఆపద సమయంలో ఆదుకున్న ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకి బాధితులు ధన్యవాదాలు తెలియచేశారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవోగా సి.ఎన్.తిరుమలరెడ్డి బాధ్యతల స్వీకారం

### -రెగ్యూలర్ ఈవో సెలవులో ఉన్నందుకు ఇంచార్జ్ బాధ్యతలు

ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



బాధ్యతలు చేపట్టిన దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా ఏసీ సి.ఎన్.తిరుమలరెడ్డి

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇంచార్జ్ కార్యనిర్వహణ అధికారిగా దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ సి.ఎన్.తిరుమలరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ రెగ్యూలర్ ఈవోగా పనిచేస్తున్న సాకే రమేష్‌బాబు వివిధ కారణాలతో ఇటీవల దీర్ఘకాలిక సెలవు పెట్టడంతో పరిపాలన సౌలభ్యం కోసం దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ జిల్లా ఏసీ సి.ఎన్.తిరుమలరెడ్డికు అదనపు బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే బుధవారం ఉదయం సి.ఎన్.తిరుమలరెడ్డి ఆలయానికి చేరుకొని లక్ష్మీనరసింహస్వామిను దర్శించుకొని ఈవో సాకే రమేష్‌బాబు నుండి బాధ్యతలు చేపట్టారు.

## ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు

### -గ్రౌండ్ బ్యాలెన్స్, బుక్ బ్యాలెన్స్ తదితర అంశాలు క్షుణ్ణంగా పరిశీలన -రూ.2.73 లక్షలు విలువైన 9.60 ఎంటీఎస్‌ల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



త్రివేణి ఫెర్టిలైజర్స్‌లో నిల్వలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

ఉరవకొండ పట్టణంలోని ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాల్లో బుధవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ డీఎస్పీ ఎం.నాగభూషణం నేతృత్వంలో ఏవో జె.వాసుప్రకాష్, ఎస్ఐ ఎస్.నరేంద్ర భూపతితో కూడిన బృందం ఉరవకొండ ఏవో రామకృష్ణుడుతో కలిసి స్థానిక త్రివేణి ఫెర్టిలైజర్స్, విశ్వాస్ అగ్రో ఏజెన్సీస్, మహాలక్ష్మి ఫెర్టిలైజర్స్, రాఘవేంద్ర ఫెర్టిలైజర్స్, భార్గవి ఫెర్టిలైజర్స్, ఉమామహేశ్వర ఫెర్టిలైజర్స్ తదితర తొమ్మిది దుకాణాల్లో యూరియా, ఫెర్టిలైజర్స్ స్టాక్ బ్యాలెన్స్‌లను తనిఖీ చేశారు. గ్రౌండ్ బ్యాలెన్స్, బుక్ బ్యాలెన్స్‌ను తనిఖీ చేసి దుకాణ యజమానులకు పలు సూచనలు చేశారు. బుక్ బ్యాలెన్స్‌కు, గ్రౌండ్ బ్యాలెన్స్‌కు తేడాలు ఉండటంతో ఎఫ్‌సీవో యాక్ట్ 1985 మేరకు త్రివేణి ఫెర్టిలైజర్స్‌లో 30,000 రూపాయలు, విశ్వాస్ ఆగ్రో ఏజెన్సీస్‌లో 21,600 రూపాయలు, మహాలక్ష్మి ఫెర్టిలైజర్స్‌లో 1,62,000 రూపాయలు, రాఘవేంద్ర ఫెర్టిలైజర్స్‌లో 59,400 రూపాయలు విలువైన వివిధ రకాల 9.60 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ వ్యవసాయాధికారిచే దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ ఎం.నాగభూషణం మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయాలు జరుపడం, స్టాక్ ఉన్నా నో స్టాక్ బోర్డు పెట్టడం లాంటివి చేసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సంబంధిత బాధ్యులపై భారతీయ న్యాయ సంహిత చట్టం 2023, ఎఫ్‌సీవో 1985, ఈసీ యాక్ట్ 1955 మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నేత... సోమసుందర్‌ను సన్మానించిన గోరంట్ల జర్నలిస్టులు

### -చిన్న పత్రికల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో సత్కారం

గోరంట్ల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



జర్నలిస్టు యూనియన్ నేతను సన్మానిస్తున్న జర్నలిస్టులు

గోరంట్ల పట్టణ సమీపంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయం వద్ద ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జనరల్ సెక్రటరీ సోమసుందర్‌ను గోరంట్ల మండల జర్నలిస్టులు బుధవారం ఘనంగా సత్కరించారు. జిల్లా పర్యటన నిమిత్తం గోరంట్ల మండలం మీదుగా లేపాక్షి ఆలయ సందర్శన నిమిత్తం వెళుతున్న నేపథ్యంలో మార్గమధ్యంలో శ్రీషిరిడిసాయి ఆలయం వద్ద రాష్ట్ర చిన్న పత్రికల ఎడిటర్స్ అసోసియేషన్ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు బీరే ఈశ్వరయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ఇందులో భాగంగా వార్త నియోజకవర్గ స్టాఫర్ ఈశ్వరయ్యతో పాటు ఆంధ్రప్రభ రిపోర్టర్ లక్ష్మీనారాయణ, మనం రిపోర్టర్ కిష్టప్ప, ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్ రిపోర్టర్ శివ, జనసేన పత్రిక రిపోర్టర్ మహేష్, అనంత న్యూస్ రిపోర్టర్ శంకర, వాయిస్ ఆఫ్ విక్టర్ పత్రిక రిపోర్టర్ అంబే వెంకటేష్, తదితరులు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సోమసుందర్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు ఓబుళపతి, బత్తలపల్లి రిపోర్టర్ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేత

గుత్తి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

గుత్తి ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం టిబి ముక్తా అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదిమంది రోగులకు, కందిబేడలు, బెల్లం, నూనె, రాగిపిండి, వేరుశనగ, గుడ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ సూపర్‌వైజర్ దేవదాస్‌తో పాటు మన్సూర్, ఖాజాబీ, పాల్గొన్నారు.



పౌష్టికాహారం అంద చేస్తున్న దృశ్యం

03ATP03_03ATP03.qxd 03-09-2025 PM 10:42 Page 1



## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన యాట వెంకట సుబ్బన్న

**శింగనమల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



ఇన్‌చార్జ్ మంత్రి టిజి.భరత్‌కు పూల బొకేను అందిస్తున్న యాట వెంకట సుబ్బన్న

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి టిజి.భరత్‌ను జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో తెలుగుదేశం పార్టీ శాశ్విత సభ్యుడు, మాజీ టిడిపి లీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు యాట వెంకట సుబ్బన్న, మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాట వెంకట సుబ్బన్న మంత్రి టిజి.భరత్ దృష్టికి అనంతపురం పార్లమెంట్ అధ్యక్ష పదవికి తనకు అవకాశం కల్పించాలని కోరారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్‌నేతగా, ఎస్సీ మాల వర్గానికి చెందిన తనకు అవకాశం కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.

## ఎన్నికలు హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం

- ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల కితాబు
- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

ఎన్నికల హామీలు చేసిన కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు కితాబు ఇస్తున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగర శివారున ఈ నెల 10వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి పార్టీల నతేలు పాల్గొని సూపర్‌సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభల ఏర్పాట్ల ప్రారంభ సందర్భంగా జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఎంపిలు, ఎమ్మెల్యేలు కూటమి నాయకులతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని 2024 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం, ఇంకో పక్క అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం, 164 అసెంబ్లీ స్థానాలు గెలవడం ఒక చారిత్రాత్మక సంఘటనగా పేర్కొన్నారు. ఈ విజయోత్సవ సభ కూడా చారిత్రాత్మక సభగా నిలిచిపోతుందన్నారు. ఈ సభకు లక్షల సంఖ్యలో ప్రజలు పాల్గొననున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

- మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్

**శింగనమల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



ఏఓ అన్వేష్‌కుమార్

యూరియా గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, మనకు యూరియా కొరత లేదని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల వ్యాప్తంగా రైతులకు పుష్కలంగా యూరియా సరఫరా చేసేందుకు ఉన్నామని, ముందస్తు చర్యల్లో భాగంగా ఇదివరకే 96 మెట్రిక్‌టన్నుల ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అందులో భాగంగా మంగళవారం కల్లుమడి, తరిమెల గ్రామాల్లో యూరియా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తె లిపారు.

## ఉపాధ్యాయ దినోత్సవానికి బడ్జెట్ విడుదల

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

వార్త ప్రభావం

ఈనెల 5వ తేదీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలకు సంబంధించి ఎలాంటి బడ్జెట్ రాకపోవడంతో ఈ నెల 3న వార్త దినపత్రికలో ఉపాధ్యాయ దినోత్సవం కు బడ్జెట్ ఏది..? అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి రాష్ట్ర సమగ్రశిక్ష డైరెక్టర్ శ్రీనివాసరావు స్పందించారు. జిల్లాకు రూ. లక్ష చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలకు రూ.26 లక్షలను సమగ్రశిక్ష నుండి విడుదల చేస్తూ బుధవారము ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో విద్యాశాఖ అధికారులతో పాటు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయుడు వర్షం వ్యక్తం చేశారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

- తరిమెల వైద్యాధికారి డా.శంకర్ నాయక్

**శింగనమల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని జులా కాలువ, సలకం చెరువు, నాయినవారిపల్లి గ్రామాల్లో తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు బుధవారం సీజనల్ వ్యాధుల నియంత్రణ, నివారణ చర్యల్లో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, మలేరియాలపై అవగాహన కల్పించారు. లార్వా పెరుగుదల ఉన్న వివిధ ఆవాసాలను గుర్తించి వాటిని నిర్మూలించారు.

పరిసరాలు, డ్రైనేజీ కాలువల్లో లార్వా నిర్మూలన కొరకు అబెట్, ఆయిల్‌బాల్స్ వేశారు. గ్రామాల్లో ఆరు మంది జ్వరంతో ఉన్నవారికి బ్లెడ్ శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిహెచ్‌ఎలు భారతి, విజయ్‌కుమార్, రమణయ్య, ఆంజినేయులు, కొరివిపల్లి ఎంఎల్‌హెచ్‌పి హరిత, కౌసర్‌బేగం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన యాటా వెంకట సుబ్బన్న

**శింగనమల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

టిడిపి శాశ్విత సభ్యత్వ మెంబర్, మాజీ టిడిపి లీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు యాటా వెంకట సుబ్బన్న బుధవారం జిల్లా కేంద్రంలోని సూపర్‌సిక్స్–సూపర్‌హిట్ బహిరంగ సభ ఏర్పాట్ల ప్రారంభ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఎమ్మెల్యే బెదిరింపులకు ప్రజా సంఘాలు భయపడవు

**కదిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ ఎపి రైతు సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డిని దూషించిన వైఖరిపై ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. సిఐటియు నాయకులు జివిఎల్ నరసింహులు, సాంబశివలు బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తి, పామిడి మండలాల పరిధిలోని ఐదు గ్రామాలలో సోలార్ విండ్ పవర్‌పాయింట్ కోసం రైతులను బెదిరించి చేపట్టిన భూ సేకరణ విషయంలో ఎపి రైతు సంఘం నాయకులు ఆ గ్రామాలకు వెళ్లి పరిశీలించిన సందర్భంలో ఎమ్మెల్యే రైతు సంఘం నాయకులకు ఫోన్‌లో నోటికి వచ్చినట్లుమాట్లాడి దూషించడం సరైంది కాదన్నారు. ఇలాంటి బెదిరింపులకు ప్రజా సంఘాలు భయపడవని, మళ్లీ ఇలాంటివి పునరావృతం అయితే పోరాటాలు తప్పవన్నారు. వీరితోపాటు బాబ్జాన్, జగన్‌మోహన్, రైతు సంఘం నాయకులు సుధాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రామ్మోహన్‌లు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల విస్తృత తనిఖీలు




ఎరువుల దుకాణాలు తనిఖీలు చేస్తున్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

అనంతపురము ఉమ్మడి జిల్లా విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారి వై బి పి టి ఏ . ప్రసాద్ ఆదేశాల మేరకు అనంతపురము జిల్లాలో ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించడమైనది. ఇందులో భాగముగా 9 ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేయడమైనది. తనిఖీలలో 4 ఎరువుల దుకాణాలలో భౌతిక నిలువలు, ఈ పాస్ మిషన్ లో వున్న నిలువలతో పోల్చి చూసినపుడు స్వల్ప వ్యత్యాసాలు గుర్తించడం జరిగినది. ఇది క్లాస్ 3 , 4, ఎఫ్ సి ఓ యాక్ట్ , 1985 మేరకు 2.73 లక్షల విలువ గల వివిధ రకముల 9.60 మెట్రిక్ టన్నుల ఎరువులను తాత్కాలికంగా అమ్మకం నిలుపుదల చేయమని సంబంధిత వ్యవసాయాధికారుల ద్వారా నోటిసు ఇవ్వడం జరిగినది. యూరియాను కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు అమ్మడం, స్టాకు వున్నా నో స్టాక్ బోర్డు పెట్టడం లాంటివి చేసి రైతులకు ఇబ్బందులు గురిచేసిన ఎడలా సంబదిత బాధ్యులపై భారతీయ న్యాయ సంహిత చట్టం, 2023, ఎఫ్ సి ఓ , 1985 మరియు ఈసీ యాక్ట్, 1955 మేరకు కఠినమైన చర్యలు తీసుకోబడును అని ప్రాంతీయ నిఘా అధికారి ప్రసాద్ హెచ్చరించారు. డీఎస్పీ ఎం.నాగ భూషణం, ఎస్సై. ఎస్. నరేంద్ర భూపతి, వ్యవసాయ అధికారి జే. వాసు ప్రకాష్, విజిలెన్సు సిబ్బంది మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్త సేకరణ చేయాలి

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త**




చెత్త సేకరణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయతీ లోని పంచాయతీ కార్మికులు చేపడుతున్న ఇంటింటి చెత్త సేకరణ పనులను డిప్యూటీ ఎంపీడీఓ వెంకట నాయుడు, గ్రామ సర్పంచ్ శివ శంకర్ బుధవారం ఉదయాన్నే వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రతి ఇంటి నుంచి పంచాయతీ కార్మికులు ప్రతిరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అందులో నిలువచేయడం జరుగుతుందన్నారు. అనంతరం వారు చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి వెళ్లి అక్కడ తయారు చేసే ఎరువును పరిశీలించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చరణ్ కుమార్, వార్డ్ మెంబర్ గొల్ల మాధవి, గ్రీన్ అంబాసిడర్ ఆంజనేయులు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### గర్భస్థ పిండం లింగ నిర్ధారణ నిరోధక చట్టం పైన

## నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

గర్భస్థ పిండం లింగ నిర్ధారణ నిరోధక చట్టం పైన నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నదిప్రమీల సూచనల మేరకు స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ ఇన్చార్జి లలితమ్మ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది డీసీపిఓ మహేష్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బుధవారం బత్తలపల్లి ఆర్‌డిటి నర్సింగ్ కాలేజి విద్యార్థినీలకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిర్మూలన చట్టం 1994పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డీసీపీ ఓ మహేష్ లింగ నిర్ధారణ అమలులో నర్సింగ్ విద్యార్థిని యొక్క విధులు, బాధ్యతల గురించి అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్ భ్రూణ హత్యల నిర్మూలనలో బాధ్యత, మండలంలో సమస్యల నిర్మూలనకు చేపట్టవలసిన కార్యక్రమాలు సవివరంగా వివరించారు. నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ వీణ జోసఫ్ విద్యార్థులతోపాటు పనిచేస్తున్న ఇబ్బందికి కూడా ఇలాంటి అవగాహన సదస్సులు కొనసాగించుటకు ఆర్డిటి సంస్థ తరఫున ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని తెలియపరిచారు. స్థానిక ఇన్చార్జి సిడిపిఓ హక్కుల గురించి తెలియపరిచారు. బాల్య వివాహ నిర్మూలన బాలల హక్కుల పరిరక్షణపై ఒక ప్రతిజ్ఞను నర్సింగ్ విద్యార్థినీల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ బీనా జోసెఫ్, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్,, బత్తలపల్లి, మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్, అర్‌డిటి కౌన్సిల్ శోభ,, బాలల సంరక్షణ విభాగం సిబ్బంది నాగలక్ష్మి, ప్రసన్నలక్ష్మి, స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఇన్చార్జ్ సిడిపిఓ లలితమ్మ, ఎర్రమ్మ సూపర్వైజర్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన అధికారులు



చెత్త సేకరణ పనులను పరిశీలిస్తున్న అధికారులు.

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామపంచాయతీ లోని పంచాయతీ కార్మికులు చేపడుతున్న ఇంటింటి చెత్త సేకరణ పనులను డి యల్ డిఓ, ఎంపిడిఓ దివాకర్, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా బుధవారం ఉదయాన్నే వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రతి ఇంటి నుంచి పంచాయతీ కార్మికులు ప్రతిరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అందులో నిలువ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 9 బార్లకు రీనోటిఫికేషన్

**అనంతపురం వైద్యం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో తొమ్మిది బార్లకు రీ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు అనంతపురం నగరంలో 3, గుంతకల్ 2 ,గుత్తి ,తాడిపత్రి, కళ్యాణదుర్గం, రాయదుర్గం లలో ఒక్క బార్ చొప్పున ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ ఇచ్చామని, ఈనెల 14వ తేదీలోగా ఆసక్తి ఉన్నవారు ఆన్లైన్ ,ఆఫ్లైన్ పద్ధతిలో దరఖాస్తు చేయవచ్చని పేర్కొన్నారు .ఈనెల 15వ తేదీన ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో లాటరీ ద్వారా 9 బార్ల లైసెన్సులను మంజూరు చేస్తామని తెలిపారు.

## కారు, బైక్ రేసులతో యువత పెడదారి పడుతున్నారు

వైసీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లడుతున్న గువ్వల శ్రీకాంతురెడ్డి

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే యువత అనేకమైన బెట్టింగ్ అలవాట్లు మట్కా,పేకాట,తో సతమతమైపోతుంటే కొత్తరకమైన కార్,బైక్ రేసులతో యువత పెడదారి పడుతున్నారని బుక్కరాయసముద్రం వైసీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి ఆరోపించారు.బుదవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని నియోజకవర్గం వైయస్సా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శింగనమల నియోజకవర్గం మండల అధ్యక్షులు విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గువ్వల శ్రీకాంతురెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లడుతూ నియోజక వర్గంలో ఎంతోమంది నిరుద్యోగ యువకులు ఉన్నారు.పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ సమస్యలు తీర్చండి.గతంలో ఈ నియోజకవర్గంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు వారి శక్తిమేరకు వారి పేరు గుర్తుండేలా పనులుచేసిపోయారు.ఈ కారు,బైక్ రేసులతో యువతకు అట్రాక్షన్ చదువు,ఉద్యోగాలుచేసుకోకుండ చడిపోతా ఉన్నారు. ఇలాగే కొనసాగితే కార్,బైక్ రేసులు చూడాలనుకుండే ఏ గోవాకో,బెంగుళూరు కో పోవాల్సిన అవసరం లేకుండ నియోజకవర్గనికి కొత్త ఆటలను పరిచేయం చేస్తున్నారు.సెప్టెంబర్ నెలవచ్చినా ఇంతవరకు హెచ్చ్ఎల్‌సీ కెనాల్‌కు సాగునీరు విడిపించలేకున్నారు. పైన తుంగభద్ర తదితిర డ్యాములు నిండి పోయినా కాలువకు నీరుమాత్రం రాలేదు సాగునీరు కోసం పంటలు పెట్టుకోవడానికి రైతులు ఎదురుచూస్తున్నారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి పై శ్రద్దచూపలేదు ఏమైన ప్రశ్ననిస్తే మరలా మాపై కేసులు పెడుతారు.కార్ రేసులు నిర్వహించడానికి మీకు ఎవరు అనుమతి ఇచ్చారు.పంటపోలాలకు వెళ్ళడానికి రైతులు దారులు ఏర్పాటు చేసుకున్నారు.అలాంటి పచ్చని పోలాల్లో రైతులను ఇబ్బందులను గురిచేస్తు రేసులను నిర్వహించడాని వైసీపీ తప్పుపడుతుంది. పర్యాటక రంగం కింద శింగనమల చెరువు,అనంతపురం చెరువులో బోటింగ్‌లు ఏర్పాటుచేయండి.ఇలాగే కొనసాగితే వైసీపి అడ్డుకుంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గువ్వల శ్రీకాంతురెడ్డి తోపాటు శింగనమల అధ్యక్షులు పూల ప్రసాద్,నార్పల అధ్యక్షులు ఖాదర్‌వలి, గార్లదిన్నె అధ్యక్షులు యల్లారెడ్డి,పుట్లూరు అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి,తోపాటు కాలవ్వ నారాయణస్వామి,నిమ్మల భాస్కర్,సత్తిరెడ్డి,తదితిరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక



అరుణ యాదవ్



శైలజా



బండి శ్రీనివాసులు

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయుల జాబితాను రాష్ట్ర విద్యాశాఖ బుధవారము విడుదల చేసింది. అందులో అనంత పురం జిల్లాకు చెందిన ముగ్గురు టీచర్లు ఎంపిక అయ్యారు. పామిడి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ యాదవ్, ఆత్మకూరు జడ్పీహెచ్ఎస్ ఎస్ఏ బయాలజీ టీచర్ ఉప్పరపల్లి శైలజ, గుత్తి మండలం అబ్బే దొడ్డి జడ్పీహెచ్ఎస్ ఎస్ఏ ఫిజిక్స్ టీచర్ బండి శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఈ ముగ్గురు టీచర్లు ఈనెల 5వ తేదీ విజయవాడలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ముఖ్య అతిధులు చేతులు మీదుగా అందుకోబోతున్నారు. వీరి ఎంపిక పట్ల విద్యాశాఖ అధికారులు, టీచర్లు హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రాండ్ మాస్టర్‌గా చేయాలని ఉంది

- అంతర్జాతీయ చదరంగపు ఫీడె రాపిడ్ రేటింగ్‌లో టాప్‌లో జితేష్

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



అంతర్జాతీయ చదరంగపు ఫీడె రాపిడ్ రేటింగ్ సాధించిన జితేష్

చదరంగపు పోటీలలో గ్రాండ్ మాస్టర్ గా నిలవాలని మా ఆకాంక్ష అని తల్లిదండ్రులు ఎం.నందకిషోర్ –స్వాతి పేర్కొన్నారు. ప్రపంచ చదరంగ సమాఖ్య (ఎఫ్ఐడి), అఖిల భారత చదరంగ సమాఖ్య (ఎఐసిఎఫ్) సంయుక్తంగా సెప్టెంబర్ 1వ తేదీన విడుదల చేసిన చదరంగం జాబితాలో అనంతపురం రామ్‌నగర్‌లోని మంచికంటి నందకిషోర్ స్వాతి దంపతుల కుమారుడు మంచికంటి జితేష్ ఇంటర్నేషనల్ ఫిడే ర్యాపిడ్ రేటింగ్ 1449ను సాధించినట్లు వారు తెలిపారు. జితేష్ తండ్రి జీనియస్ ఇన్స్టిట్యూట్ చదరంగం శిక్షకుడుగా నందకిశోర్ చదరంగం నేర్పించారు. దీనికి తోడు తాడిపత్రికి సీనియర్ చెస్ కోచ్ సురేంద్రనాథ్ చెస్ మెంటార్ శిక్షణలో జితేష్ మరిన్ని మెళకువలు నేర్చుకున్నాడు. గత నెల బెంగళూరులో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిడే ర్యాపిడ్ రేటింగ్ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపించి రాణించడంతో ఇంటర్నేషనల్ ఫిడే ర్యాపిడ్ రేటింగ్ 1449 సాధించాడు. అని నందకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీనియస్ ఇనిస్టిట్యూట్ తరపున జితేష్‌ను పంపడం జరిగిందని అన్నారు. గతంలో కర్నూలులో ఆన్లైన్ ద్వారా శిక్షణ తీసుకున్న విద్యార్థులు కూడా మంచి రేటింగు సాధించాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు సాయంత్రం 5:00 గంటల నుండి 8:00 గంటల వరకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు నెంబర్‌కు 9550370820 సంప్రదించాలన్నారు.

## ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

వైసిపి హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏపీలో సుపరిపాలన అందిస్తున్నామన్నారు జగన్ ప్రభుత్వ హయాంలో ప్రధాన ప్రాజెక్టులు సరైన పరిశ్రమలు నెలకొల్ప కపోవడంతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవన్నారు రాష్ట్ర ఆర్థిక రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు సూపర్ సెక్స్ పథకాలు సూపర్ గా అమలు చేస్తున్నామన్నారు ఇటీవలే రైతన్నలకు పంట పెట్టుబడి కింద 7000 రూపాయలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందజేయడం జరిగిందన్నారు భవిష్యత్తులో బిజెపి జనసేన టిడిపి పార్టీలు సమన్వయంతో కలసి పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుపొందేలా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ , సామకోటి ఆదినారాయణ కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్, మండల కన్వీనర్లు రామకృష్ణ కలిపి శ్రీనివాసులు సింగల్ విండో అధ్యక్షులు హరిప్రసాద్ చిన్న కృష్ణ గోపాల్ రెడ్డి శంకరప్ప సాగునీటి సంఘం అధ్యక్షులు సంజీవరాయుడు అశ్వంతప్ప నవీన్ కుమార్ రఘుపతి టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డి.యం.హెచ్.ఓ డా.ఈ బీ దేవి

**అనంతపురం వైద్యం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

వర్షాకాలం కారణంగా , వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు పెరుగుతున్నాయనీ, ముఖ్యంగా వైరల్ ఫీవర్స్ తో పాటు అక్కడ అక్కడ డెంగ్యూ వంటి వ్యాధుల వస్తున్నాయనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఈ బి దేవి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ని అప్రమత్తం చేయడము జరుగుతోందని , గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి జ్వరం ఉన్నవారికి మలేరియా కొరకు రక్త పూతలు సేకరించడం జరుగుతున్న దని తెలిపారు . డెంగ్యూ కిట్ ద్వారా అనుమానిత డెంగ్యూ లక్షణాలు ఉన్నవారికి సీరం ను సేకరించి మైక్రోబయాలజీ పరీక్షలు అనంత పురము, గుంతకల్లు, తాడిపత్రి లో పరీక్షలు చేయించాలని , ఎలిశా పరీక్ష ద్వారా మాత్రమే డెంగ్యూ నిర్ధారించబడుతుందని సూచించారు. ఒక్కసారిగా ఎక్కువ జ్వరం రావడం (104 నీ వరకు ఉండవచ్చు), తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనకాల నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు ,శరీరమంతా దద్దుర్లు రావడం,వాంతులు, వికారం,, అలసట, బలహీనత డెంగ్యూ లక్షణాలని , ఈ లక్షణాలు కనిపించిన వెంటనే ఎటువంటి అశ్రద్ధ చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకోవాలని తెలిపారు. జ్వరం కేసులు నమోదు అయిన గ్రామాల్లో హెల్త్ క్యాంప్ లు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించడం జరుగుతున్నదని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ సిబ్బంది వారి సమన్వయం తో పారిశుధ్య పనులు నిర్వహించడం జరుగుతూ ఉన్నదని తెలిపారు. ఇంటిల్లిపాదీ నీరు నిల్వ ఉండనీయకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి, కుండలు, ట్యాంకులు, చుట్టుపక్కల వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. వేడి చేసి కాచి చల్లార్చిన నీటినీ తీసుకోవాలని సూచించారు. ఈ సీజన్లో చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలిపారు.జ్వరం, దగ్గు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనబడిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలన్నారు. ప్రజల సహకారంతోనే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చునని అందరూ అప్రమత్తంగా ఉండి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

## బీమా పథకాలపై అవగాహన



ప్రజలకు బీమా పథకాలపై అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ సిబ్బంది

**ఆత్మకూరు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో సనప గ్రామంలో ఆర్థిక,జన్ సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ జి,రామమోహన్ మాట్లాడుతూ భద్రత బీమాలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన,జీవనజ్యోతి బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన పథకాలుపై ప్రజలకు అవగాహన కల్పించారు.పథకాలకు అర్హత కల్గిన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని,ఈ పథకాలును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ముద్ర పథకంలో భాగంగా అందించే రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి ఆర్థికంగా ఎదగాలని ప్రజలకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పాటు చేసిన వీధి లైట్లు

వార్త ప్రభావం

**రాప్తాడు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



వీధిలైట్లను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

వీధిలైట్లు వెలగక కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులపై " వెలగని వీధిదీపాలు కమ్ముకున్న చీకట్లో కాలనీవాసులు" అని మంగళవారం వార్త దినపత్రికలో మండల కేంద్రంలో వెలగని వీధి దీపాల నిర్వహణలో అలసత్యం అనే కథనానికి మండల అభివృద్ధి అధికారి విజయకుమారి, పంచాయతీ సెక్రెటరీ ప్రేమ్‌కుమార్‌లు స్పందించారు. మంగళవారం వచ్చిన కథనంలో పేర్కొన్న కాలనీకి వెళ్లి వీధిలైట్లు అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రేమ కుమార్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీపై ఆరోపణలు ఖండించిన ఎమ్మార్పిఎస్ నేతలు



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**శింగనమల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీపై కొందరు దురుద్దేశ పూర్వకంగా చేస్తున్న ఆరోపణలను శింగనమల ఎమ్మార్పిఎస్ నేతలుల ఎంఎస్‌పి నేతలు తీవ్రంగా ఖండించారు. బుధవారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద వారు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. బుక్కరాయ సముద్రం మండలానికి సంబంధించినటు వంటి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగ విషయమై చేస్తున్న ఆరోపణలో ఎటువంటి నిజం లేదని, వారు కావాలనే దురుద్దేశ పూర్వకంగా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. మరోసారి అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని, మీ చరిత్ర కూడా బయటికి తీయడానికి సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ చిన్న జలాలపురం ఓబుళేసు, కో కన్వీనర్ దండు శివమూర్తి, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కె.రామాంజినేయులు,కో కన్వీనర్ మల్లికార్జున, కె.చిన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు నేత్రదాన ర్యాలీ

**అనంతపురం వైద్యం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

40 జాతీయ నేత్రదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం ఆధ్వర్యంలో నేడు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం ప్రతినిధి మోహన్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు ఈ ర్యాలీ ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభిస్తారని క్లాక్ టవర్ జంక్షన్ నుండి ప్రారంభమై సప్తగిరి సర్కిల్ వద్ద ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.


**CHANGE OF NAME**

I, NOSAM SHEMEER BASHA (Old Name) S/o. NOSAM USMAN, resident of at. D.NO. 6-701-1, AZAD NAGAR, KLD ROAD, Ananthapur Dist - 515001, A.P India Hence I have Changed My Name to **NOSAM SHAMEER BASHA** (New Name) henceforth, I will be known as **NOSAM SHAMEER BASHA** (New Name)

**CHANGE OF NAME**

I, SYED MOHISHIN (Old Name) W/o. NOSAM SHAMEER BASHA, resident of at. D.NO.6-701-1,AZAD NAGAR, KLD ROAD, Ananthapur Dist - 515001, A.P India Hence I have Changed My Name to **NOSAM MOHISEEN** (New Name) henceforth, I will be known as **NOSAM MOHISEEN** (New Name)

04ATP13_04ATP13.qxd 03-09-2025 PM 10:59 Page 1



# దంత సంరక్షణతోనే ఆరోగ్యం ఎమ్మెల్యే సురేంద్రబాబు

## శ్లోక దంత వైద్యశాల ప్రారంభోత్సవం

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**
పట్టణంలో బళ్లారి మిట్ట సమీపంలో శ్లోక దంత వైద్యశాలను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా దంత వైద్యులు సాధన, ప్రవీణ్ దంపతులు ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైద్యశాలను ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి జీవితంలో దంత రక్షణ ఎంతో ముఖ్యమైనదని, దంతాలు ఆరోగ్యంగా ఉంటే ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని అన్నారు. ఆర్ డి టి సంస్థలు సుదీర్ఘకాలం దంత వైద్యులు గా పనిచేసిన డాక్టర్ సాధన ఎంతో అనుభవంతో మంచి చికిత్సలు అందజేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ దేశం శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ అశోక్ డిఎస్పి రవిబాబు ఆర్డిటి మెడికల్ డైరెక్టర్ బాలసుబ్బయ్య దంపతులు, వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు ఆనంద రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవినేని సాధన, జనరల్ ఫిజీషియన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రజలకు దంత సంరక్షణలో మెరుగైన సేవలు అందించేందుకు అధునాతనమైన పరికరాలతో వైద్యశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు ఆహ్వానితులు శుభాకాంక్షలు తెలిపారు.


నూతన శ్లోక డెంటల్ క్లినిక్ ను ప్రారంభోత్సవం చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు.

# నేడు ప్రజా వేదికలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

## ఈనెల 10వ తేదీన చంద్రబాబు పర్యటన సందర్భంగా సమీక్ష సమావేశం

## ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపు



**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తేదీన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవాలలో భాగంగా జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా కళ్యాణదుర్గం ప్రజా వేదికలో నియోజకవర్గం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు అధ్యక్షతన నిర్వహించే కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు పర్యటనను భారీ ఎత్తున సక్సెస్ చేయడానికి కార్యకర్తలు ప్రజలు రైతులు అన్ని వర్గాల ప్రజలను సమీకరించేందుకు సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

# గోరంట్లలో...ఖతర్నాక్ కిలాడీ "లేడీ"లు

## - గోరంట్లలో పట్టపగలు రూ.4 లక్షలు చోరీ చేసిన ముగ్గురు కిలాడీ లేడీ ముఠా

**గోరంట్ల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**
ఒక దంపతుల జంట బ్యాంకులో పెద్ద మొత్తంలో డబ్బులు డ్రా చేస్తున్నారని పసిగట్టి వారిని వెంబడించి అదును చూసి వారి ద్విచక్రవాహంలోని నాలుగు లక్షల డబ్బును అతి చాకచక్యంగా ముగ్గురు మహిళలు కొట్టేసిన సంఘటన గోరంట్ల పట్టణంలో చోటుచేసుకుంది. గోరంట్ల మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన భుజంగరావుకు ఈ సంఘటన జరిగింది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కొండాపురం గ్రామానికి చెందిన భుజంగరావు తన భార్యతో కలిసి బుధవారం మధ్యాహ్నం పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంకులో తన సొంత అవసరాల నిమిత్తం 4 లక్షలు డ్రా చేశామని ఆ డబ్బును తన ద్విచక్రవాహనంలోని ఒక సైడ్ బ్యాగులో భద్రపరిచి అక్కడి నుండి అతి సమీపంలో గల పిఎస్ సెలక్షన్స్ బట్టల దుకాణంలోకి వెళ్లేందుకై దుకాణం బయట తన ద్విచక్రవాహ నాన్ని ఆపి బట్టలు కొనుగోలు నిమిత్తం లోపలికి వెళ్ళామని ఆ సమయంలో ఇద్దరు మహిళలు ఒక మహిళ ద్విచక్ర వాహనం దగ్గర ఆగి మరో మహిళ దుకాణం యొక్క ప్రధాన గేటు వద్ద బయట జరిగే తంతు కనిపించకుండా అడ్డంగా నిలబడిందని అయితే మేము వ్యాపారం నిమిత్తం వచ్చి వుంటారని అనుకున్నామని నిమిషాల వ్యవధిలోనే బయట వున్న ద్విచక్రవాహంలోని డబ్బును చోరీ చేసి సమీపంలో ముందుగా ఏర్పాటు చేసుకున్న కారులో అక్కడి నుండి వుడాయించినట్లు సిసి ఫుటేజ్‌ల ద్వారా తెలుసుకున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులకు తెలియచేసినట్లు వారు తెలిపారు.


చోరీ సంఘటనలో పాల్గొన్న మహిళలు వీళ్లే

# మారెమ్మ జాతరకు హాజరైన ఎంపీ అంబికాలక్ష్మీనారాయణ



**బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**
మండల పరిధిలోని ముప్పలకుంట గ్రామమునందు సర్పంచ్ చాపిరి కొల్లాపురమ్మ ఆహ్వానం మేరకు మారెమ్మ జాతర సందర్భంగా పార్లమెంటు సభ్యులు అంబికాలక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీఎస్ పి రవిబాబు.సి ఐ నీలకంటేశ్వర మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు.మాజీ జడ్ పి టి సి.నాగిరెడ్డిపల్లి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

విందులో పాల్గొన్న ఎంపీ

# బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రా రెడ్డికి ఘన సన్మానం..

**కనేకల్ సెప్టెంబర్ 03 ప్రభాతవార్త**
నేడు కణేకల్ మండల కాపు అభిమానులు, మండల బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ కాపు రామచంద్రా రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో, సాలువతో సన్మానం చేయడం జరిగింది. నూతనంగా నియమితులైన సందర్భంగా శ్రీ కాపు రామచంద్రా రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.


కాపు రామచంద్రారెడ్డిని సన్మానం చేస్తున్న దృశ్యం

# ఉపాధ్యాయులకు సన్మానం

**గుడిబండ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**
మండల పరిధిలోని శంకరగల్లు గ్రామం పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న నరసింహప్ప, రమాదేవిలు సాధారణ బదిలీల్లో భాగంగా మడకశిర,ఆమడగూరు మండలాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయమ్మ తనయుడు నరేంద్ర ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో నరేంద్ర మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మా గ్రామంలోని విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణ నాయక్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, లక్ష్మీకాంతమ్మ, నాగజ్యోతి, నవనీత,గ్రామస్తులు బిటి రాజన్న, నాగమ్మ, హనుమక్క, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సవిత

## - పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

**రొద్దం. సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**
మండల పరిధిలోని గోనిమేకలపల్లి గ్రామంలో ఎంపీపీ స్కూల్ ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేసింది ఈ సందర్భంగా పిల్లలతో పలు విషయాలను అడిగి తెలుసుకుని ఎప్పటికప్పుడు పిల్లలను అనుసరిస్తూ విద్యార్థులకు మంచి బోధన అందిస్తూ వారిని సరైన మార్గంలో తీసుకెళ్లి విధంగా దశ దిశ నిర్ణయించేది మీరేనని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే స్కూల్ బుక్స్ స్కూల్ డ్రెస్సు మధ్యాహ్నం భోజనం పలు విషయాలను ఆరా తీయగా పిల్లలు సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నరహరి వెంకటరామిరెడ్డి మాధవ నాయుడు చిన్నపయ్య వీరాంజనేయులు ఈ సీ హరీష్ చంద్రశేఖర్ ఇమామ్ వేణుగోపాల్ గంగాధర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సెక్రెటరీ జనరల్ సోమ సుందర్‌కు ఘన స్వాగతం

**పుట్టపర్తి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త**
ఐజేయూ సెక్రటరీ జనరల్ డి సోమ సుందరం శ్రీ సత్య జిల్లాకు విచ్చేసిన సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన ఏపీయూడబ్ల్యూజే, ఐ జె యు నాయకులు బుధవారం ఘనంగా స్వాగతం పలుకారు. లేపాక్షిలో విశాలాంధ్ర పత్రిక నిర్వహించిన అనంతపురం, కర్నూల్, నంద్యాల,సత్యసాయి జిల్లాల కు సంబంధించిన ఆ పత్రిక రిపోర్టర్ల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయనతో పాటు సీనియర్ పాత్రికేయులు, రచయిత ఆలూరు రాఘవశర్మ,సీనియర్ పాత్రికేయులు, సైకాలజిస్ట్ టి.గంగాధరలను మామిళ్ళ కుంట క్రాస్ వద్ద ఏపీ యూడబ్ల్యూజే శ్రీ సత్య జిల్లా అధ్యక్షులు సి పుల్లయ్య, ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఏ.శ్రీనివాసులు తోపాటు పాత్రికేయ మిత్రులు ఓబుళపతి, రాష్ట్ర వినియోగదారుల సమైక్య కార్యదర్శి సురేష్ కుమార్, పలువురు జర్నలిస్టులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు.

# జెఎన్‌టియుఏ పులివెందుల కళాశాల సమస్యలపై దృష్టి సారించండి

## - విసి సుదర్శన్‌రావును కోరిన బిటెక్ రవి

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**


విసి సుదర్శన్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న బిటెక్ రవి

జెఎన్‌టియుఏ పరిధిలోని పులివెందుల కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావును మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి కోరారు. జెఎన్‌టియు ఏలో విసి సుదర్శన్‌రావును, మాజీ ఎమ్మెల్సీ బిటెక్‌రవి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెఎన్‌టియు ఏ పులివెందుల కళాశాలలో నెలకొన్న సమస్యలను విసి సుదర్శన్‌రావు దృష్టికి ఆయన తీసుకొచ్చారు. పులివెందుల జెఎన్‌టియుఏ కళాశాలలో అభివృద్ధి పనులు, వాటిపనితీరుపై విసి దృష్టికి తీసుకెళ్లారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను విసి దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారంపై దృష్టి సారిస్తామని విసి సుదర్శన్‌రావు భరోసా ఇచ్చారు.

# ఎన్నికలు హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం

## - ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల కితాబు

## - శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**
ఎన్నికల హామీలు చేసిన కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు కితాబు ఇస్తున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగర శివారున ఈ నెల 10వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి పార్టీల నతేలు పాల్గొని సూపర్‌సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభల ఏర్పాట్ల ప్రారంభ సందర్భంగా జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఎంపిలు, ఎమ్మెల్యేలు కూటమి నాయకులతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని 2024 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం, ఇంకో పక్క అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం, 164 అసెంబ్లీ స్థానాలు గెలవడం ఒక చారిత్రాత్మక సంఘటనగా పేర్కొన్నారు. ఈ విజయోత్సవ సభ కూడా చారిత్రాత్మక సభగా నిలిచిపోతుందన్నారు. ఈ సభకు లక్షల సంఖ్యలో ప్రజలు పాల్గొననున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# కళ్యాణ మండపమును ప్రారంభించనున్న ఎమ్మెల్యే


మాట్లాడుతున్న మండల తెదేపా కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి

**డి.హిరెహళ్ సెప్టెంబరు 3 ప్రభాతవార్త**
రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా గురువారం నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెదేపా మండల కన్వీనర్ పాటిల్లు మోహన్ రెడ్డి తెలిపారు. డి.హిరెహళ్ మండల పరిధిలోని హిర్దెహళ్ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నిర్మించిన నూతన కళ్యాణమండపంను గుడి ఇనుము తయారీ అసోసియేషన్ పరిశ్రమల యాజమాన్యం ఆధ్వర్యంలో కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేయనున్నట్టు కన్వీనర్ చెప్పారు. ఈ కళ్యాణమండపం ప్రారంభోత్సవం రాయదుర్గం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభింపజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని తెదేపా శ్రేణులు హాజరుకావాలని ఆయన కోరారు.

# అత్యంత అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్

**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 03 ప్రభాతవార్త**
అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి బుధవారం సాయంత్రం యూరియా సరఫరా మరియు డిమాండ్ పై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, జిల్లా వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ పాల్గొన్నారు.అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన చోట రైతు సేవ కేంద్రాలలో యూరియా స్టాక్ ను సిద్ధంగా ఉంచాలన్నారు. పంట సాగును బట్టి ఎక్కడ అవసరమో అక్కడ యూరియాను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అధికారులు మైక్రో ప్లానింగ్ తయారు చేసుకోవాలన్నారు. రైతులు యూరియాను అనవసరంగా ఎక్కువ వాడకుండా చూడాలని, యూరియా వాడకంపై రైతులకు శాఖ పరంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రైతులు అవసరానికి మించి ఎక్కువగా కొనుగోలు చేయరాదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. సరిహద్దు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి యూరియా అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూరియా కొరత ఎక్కడ రాకూడదన్నారు.


వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న కలెక్టర్ , ఎస్పీ

# అనంత కు ఈ నెల 10న సీఎం చంద్రబాబు రాక

## - బహిరంగ సభ ఏర్పాటుకు సన్నాహాలు

## - సభ ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ


సభాస్థలి వద్ద మ్యాప్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**అనంతపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో**
రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఈనెల 10వ తేదీన అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యం లో అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ వద్ద బుధవారం రాత్రి ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్, గుంటూరు మేయర్ కోవెలమూడిరవీంద్ర, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెంకటరాముడు తదితరులు పరిశీలించారు. మ్యాప్ ద్వారా ఏర్పాట్లను పరిశీలించి వివరాలను తదితరులు ఆరా తీశారు. హెలి ప్యాడ్, సభాస్థలి, పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి వద్ద, హార్మోని సిటీలో పలు స్థలాలు పరిశీలించారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, తహసిల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి పర్యటన కో ఆర్డినేటర్, ఇతర ముఖ్యులు

# అనాధలను ఆదుకున్న మునిరత్నం శ్రీనివాసులు మిత్ర బృందం

## వారికి బ్యాంక్ అకౌంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి


బాధితులను ఆదుకున్న మురత్నం శ్రీనివాసులు, వారి మిత్రబృందం

**అనంతపురం , సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త బ్యూరో)**
అనంతపురంలో ప్రముఖ మునిరత్నం ట్రావెల్స్ అధినేత మునిరత్నం శ్రీనివాసులు ఇతర మిత్రబృందం ఒక అనాధ కుటుంబాన్ని ఆదుకునేందుకు స్పందించింది. ఆ అనాధ కుటుంబం పడుతున్న ఇబ్బందులను పత్రికల ద్వారా తెలుసుకొని ఉడుతా బక్తిగా ఆ కుటుంబానికి సాయం చేయడంతో పాటు పరిస్థితులను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం అభినందించదగ్గ విషయం.. వివరాల్లోకెళ్తే... అనంతపురం రూరల్ మండలం రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలో గణేష్ నాయక్ కాలనీ ఉంది. ఆ కాలనీలో లక్ష్మమ్మ అనే వృద్ధ మహిళ ముగ్గురు చిన్నారులను తన వద్ద ఉంచుకొని గుడిసెలో నివాసం ఉంటుంది. ముగ్గురు పిల్లలల బాగోగుల చూడడం నానమ్మ లక్ష్మమ్మకు చాలా కష్టంగా ఉంది. బతుకు భారంగా ఉంది. లక్ష్మమ్మ కుమారుడు లారీ డ్రైవర్ గా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఆ తర్వాత లక్ష్మమ్మ కోడలు కూడా ఎటో వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. దీంతో లారీ డ్రైవర్ కు చెందిన ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెను తన వద్దనే ఉంచుకొని లక్ష్మమ్మ జీవనం కొనసాగిస్తుంది.. ఈ కుటుంబం దయానిక పరిస్థితిని గమనించిన మునిరత్నం ట్రావెల్స్ అధినేత శ్రీనివాసులు తన మిత్ర బృందంతో చర్చించారు. తనతో పాటు ఎస్ ఎస్ బి ఎన్ కాలేజీ, గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ లో చదివిన పూర్వ విద్యార్థుల దృష్టికి సమస్య తీసుకెళ్లారు. ఇప్పటివరకు ఆ బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు జి. ముత్యాల రెడ్డి 5000 రూపాయలు, మురళి 2000, భవాని 3000, డివి రమేష్ 2500, వి ఆర్ జి ప్రసాద్ 5000 రూపాయలు విరాళాలు ఇచ్చినట్లు మురత్నం శ్రీనివాసులు తెలిపారు. ఇంకా ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన మిత్రబృందంతో విరాళాలు సేకరిస్తారు అన్నారు. బాధిత అనాధ పిల్లల కుటుంబాన్ని స్వయంగా కలిసి వివిధ రూపాల్లో కొంత సహాయం చేసినట్టు ఆయన తెలిపారు. ఆ పిల్లలకు, ఆ కుటుంబానికి బ్యాంక్ అకౌంట్ లో లేకపోవడం వల్లే తల్లికి వందనం పథకం కింద ఆ పిల్లలకు సహాయం అందడం లేదని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, బ్యాంకర్లు స్పందించాలని మురత్నం ట్రావెల్స్ అధినేత మునిరత్నం శ్రీనివాసులు, వారి మిత్ర బృందం కోరుతోంది.. ఇప్పటికైనా సంబంధిత మండల రెవిన్యూ అధికారులు, బ్యాంకర్లు తగిన రీతి లో స్పందిస్తారని ఆశిద్దాం.


బాధిత లక్ష్మమ్మ కుటుంబాన్ని కలిసి సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

# సమస్యను వెంటనే పరిష్కరించండి

## అధికారులను ఆదేశించిన మంత్రి సవిత

**రొద్దం. సెప్టెంబర్ 3 ప్రభాతవార్త.**
మండల పరిధిలోని తురకల పట్నం గ్రామంలోని ప్రధాన రహదారిలో చిన్నపాటి వర్షం వచ్చిన గ్రామస్తులు ఎటువైపు వెళ్ళాలన్నా ఆ నీళ్లను దాటుకునిపోయే మార్గం లేదు వర్షపు నీరు రోడ్డుపై ఉండటం చూసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు నీరు బయటకు వెళ్లే విధంగా చూడాలని గ్రామస్తులు సమస్యను పరిష్కరించాలని చాలా రోజులుగా ఈ సమస్య గ్రామస్తులకు పావగడ పెనుగొండ వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఉందని గ్రామస్తులు మొరపెట్టుకోవడంతో అధికారులకు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు తెదేపా నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.